



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :105 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 08 ఫిబ్రవరి 2026




## అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి

# గేమ్ ఛేంజర్

## డిసెంబర్ నాటికి తొలి క్వాంటం కంప్యూటర్: సీఎం చంద్రబాబు

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన

ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య

క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా

హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన

ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి

"ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి



2

జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

# వికసిత్ భారత్ దిశగా దేశం దూసుకుపోతోంది

### రామ్మోహన్ నాయుడు-కేంద్ర బడ్జెట్ లో ఏపీకి పెద్ద పీట వేశారని కితాబు

### కూటమి ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను సాధించిందని వ్యాఖ్య

బడ్జెట్ లో ఏపీకి పెద్ద పీట వేశారని... రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ. 10,134 కోట్లు, అమరావతి కోసం రూ. 1,120 కోట్లు కేంద్ర బడ్జెట్ లో కేటాయించారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్రం సాయంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను సాధించిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని... పండ్లు కాసే సమయంలో రాష్ట్రాన్ని కసాయికి అప్పగించవద్దని పరోక్ష వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఎన్నో విజయాలను సాధిస్తోందని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. వికసిత్ భారత్ దిశగా దేశం దూసుకుపోతోందని అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి, దేశ శ్రేయస్సే లక్ష్యంగా మోదీ



ముందుకు సాగుతున్నారని చెప్పారు. దేశ ప్రజల భవిష్యత్తును నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. రాబోయే 20 ఏళ్ల పాటు 7 శాతం వృద్ధి రేటు కొనసాగేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను రూపొందించారని కితాబునిచ్చారు



2

## నంది అవార్డులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

-పవన్, బాలకృష్ణ నుంచి సలహాలు తీసుకుంటామన్న మంత్రి

-రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడి

### చంద్రబాబు, జగన్ ఇద్దరూ

## రాయలసీమ ద్రోహులే:

ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న

సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం

స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ



2

# ముఖ్యమంత్రికి చేతకాక తమపై నిందలు

### కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్న

### మోదీని అడ్డుకోవడం కోసం సోనియా, కేసీఆర్ కుటుంబం కలిసిందన్న కిషన్ రెడ్డి



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రశ్నించడం తెలిసిందే. వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రికి చేతకాక వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కానీ బాధ్యతారాహిత్యంతో తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్‌తో కలిసి ఉన్నామని చెప్పుకోవాలని వ్యాఖ్యానించారు

### టెక్నాలజీలో భారత్ భవిష్యత్

# నాయకత్వానికి ఇది పునాది

అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన

సీఎం ముందుచూపు అద్భుతం అని కితాబు

ఇతరులు ఇంకా ఆలోచనల వద్దే ఉంటే, సీఎం ఆచరణలో పెడుతున్నారని వ్యాఖ్యలు



2

# త్వరలోనే మలేషియాలో తొలి భారత కాన్సులేట్..

-ఆరో తరం మలేషియా భారతీయులకూ ఓసీఐ కార్డుల అర్హత

-యూనివర్సిటీ మలయాలో తిరువళ్లువర్ సెంటర్ ఏర్పాటు

-కౌలాలంపూర్‌లోని భారతీయ కమ్యూనిటీ కార్యక్రమంలో మోదీ

-భారత్-మలేషియా బంధాన్ని 'ఇంపాక్ట్'గా అభివర్ణించిన ప్రధాని

భారత్, మలేషియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. మలేషియాలో త్వరలోనే తొలి భారత కాన్సులేట్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.




2

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి గేమ్ ఛేంజర్

(ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐబిటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు

# చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే:

ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

## త్వరలోనే మలేషియాలో

# తొలి భారత కాన్సులేట్..

శనివారం కౌలాలంపూర్‌లో జరిగిన 'సెలామత్ దతాంగ్ మోదీజీ' కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కలిసి మోదీ హాజరయ్యారు. కాన్సులేట్ ఏర్పాటు నిర్ణయంతో ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ప్రధాని మోదీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఈ చొరవతో మలేషియాలోని భారతీయ సమాజంతో సంబంధాలు మరింత విస్తృతం అవుతాయని భారత విదేశాంగ శాఖ (వీజూా) తెలిపింది. ప్రధాని ప్రకటనపై అక్కడి ప్రవాస భారతీయులు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆరో తరం వరకు ఉన్న మలేషియాలోని భారత సంతతి పౌరులకు ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ాజ×) కార్డుల అర్హతను పొడిగించడంపై ప్రవాస భారతీయులు సంతోషంగా ఉన్నారని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, మలేషియా అభివృద్ధికి, ఇరు దేశాల స్నేహాన్ని బలోపేతం చేయడంలో భారత సంతతి ప్రజల పాత్రను కొనియాడారు. భారత్-మలేషియా భాగస్వామ్యాన్ని ఆయన 'ఇంపాక్ట్' (×వీూాజు ×అఁఙఝ మీఖశ్రీఖఎంఋ౹ాఖతీఅవతీంష్త్రఅజూ ఖీశీతీ ాఁఙఝఅఎఆఅష్త్ర జశీశ్రీశ్రీవష్మీఅజవ ఎతీఖఅంటశీతీఎ్‌అశీఅ)గా అభివర్ణించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ చరిత్రను గుర్తుచేసుకుంటూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించారు. ఆహారపు అలవాట్ల నుంచి భాష వరకు ఇరు దేశాల మధ్య అనేక సాంస్కృతిక సారూప్యతలు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ పర్యటనలో భాగంగా మరికొన్ని కీలక ప్రకటనలు కూడా చేశారు. కౌలాలంపూర్‌లోని యూనివర్సిటీ మలయాలో ప్రత్యేకంగా 'తిరువళ్లువార్ సెంటర్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు విద్యార్థుల కోసం తిరువళ్లువార్ స్కాలర్‌షిప్‌లను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలోనే యూపీఐ చెల్లింపుల సౌకర్యం మలేషియాలోనూ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 800 మంది కళాకారులతో ప్రదర్శించిన భారత సంప్రదాయ నృత్య ప్రదర్శన మలేషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం విశేషం.

# నంది అవార్డులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

సినిమా, టీవీ, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని... త్వరలోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టీడీపీ) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని దుర్గేశ్ తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా అవార్డులు ఇవ్వాలా? లేక మార్పులు ఏమైనా చేయాలా? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ నుంచి ఈ అవార్డులపై సలహాలు తీసుకుంటామని తెలిపారు. రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను కూడా నిర్వహిస్తామని చెప్పారు.

టీడీపీ హయాంలో ఇచ్చిన నంది అవార్డుల వివరాలు:

2014: ఉత్తమ చిత్రం - లెజెండ్. ఉత్తమ నటుడు - బాలకృష్ణ (లెజెండ్).

2015: ఉత్తమ చిత్రం - బాహుబలి (ది బిగినింగ్). ఉత్తమ నటుడు - మహేశ్ బాబు (శ్రీమంతుడు).

2016: ఉత్తమ చిత్రం - పెళ్లి చూపులు. ఉత్తమ నటుడు - జూనియర్ ఎన్టీఆర్ (జనతా గ్యారేజ్, నాన్నకు ప్రేమతో).

# టెక్నాలజీలో భారత్ భవిష్యత్ నాయకత్వానికి ఇది పునాది

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేయడం కేవలం ఒక భవనానికి పునాది రాయి వేయడం కాదని, క్వాంటం టెక్నాలజీ రంగంలో భారతదేశ భవిష్యత్ నాయకత్వానికి ఇక్కడే పునాది వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఇది సాధ్యమవుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**చరిత్ర పునరావృతం అవుతుంది**

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "కొన్నేళ్ల క్రితం ప్రపంచం సాఫ్ట్‌వేర్ సేవల గురించి ఆలోచించడం మొదలుపెట్టినప్పుడు, ఒక దార్శనిక నాయకుడు 'హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ రాజధానిగా ఎందుకు మార్చకూడదు?' అని ధైర్యంగా ప్రశ్నించారు. ఆ ఒక్క ప్రశ్న చరిత్రను మార్చేసింది. మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారత్‌కు వచ్చాయి, లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఒక నగరం రూపురేఖలే కాకుండా ప్రపంచంలో భారతదేశ స్థాయినే మార్చేసిన ఐటీ విప్లవం మొదలైంది. ఆ దార్శనిక నాయకుడే మన ముఖ్యమంత్రి చంద్రబాబు" అని వివరించారు. "ఈ రోజు, మరింత లోతైన సాంకేతికతలు, పెద్ద సవాళ్లు, గొప్ప అవకాశాలతో నిండిన కొత్త శకంలో, ఆయన మరో కీలక ప్రశ్న సంధించారు. 'భారత్ క్వాంటం విప్లవాన్ని అనుసరించడం కాదు, ఎందుకు నాయకత్వం వహించకూడదు?' అని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానమే ఈ అమరావతి క్వాంటం వ్యాలీ" అని లోకేశ్ ఉద్ఘాటించారు.

**సీఎం ముందుచూపు అమోఘం**

ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, "ముఖ్యమంత్రి గారు ప్రొఫెసర్ కామకోటి గారితో సమావేశం తర్వాత నన్ను పిలిచి, క్వాంటం ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని చెప్పారు. అప్పుడు నేను వెంటనే నా ఫోన్ తీసి, 'క్వాంటం కంప్యూటింగ్ అంటే ఏమిటో ఒక పేజీలో వివరించండి' అని చాట్‌జీపీటీని అడిగాను. ఆ సమాధానం చూశాక, తర్వాతి తరం టెక్నాలజీ ఎక్కడ ఉందో అర్థం చేసుకోవడంలో మన సీఎం అంత ముందున్నారన్న విషయం అర్థమైంది. ఇతరులు క్వాంటం అంటే ఏమిటో ఇంకా చర్చిస్తుంటే, ఈ మిషన్‌కు భారతదేశం ఎలా నాయకత్వం వహించాలనే దానిపై మన ముఖ్యమంత్రి అప్పుడే ప్రణాళికలు రచిస్తున్నారు. అదే ఆయన నాయకత్వ పటిమ, ముందుచూపు" అని లోకేశ్ ప్రశంసించారు.

**మాది బుల్లెట్ ట్రైన్ సర్కార్**

ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న రెండు ప్రధాన బలాల గురించి లోకేశ్ వివరిస్తూ, "మొదటిది, నిరూపితమైన ట్రాక్ రికార్డ్ ఉన్న చంద్రబాబు గారి నాయకత్వం. ఇక్కడికి వచ్చే పెట్టుబడిదారులు కేవలం వాగ్దానాలు వినరు, చరిత్ర సృష్టించడం చూస్తారు. రెండవది, పనులను పూర్తి చేయడంలో మాకున్న అసమానమైన వేగం. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉంది" అని అన్నారు.

ఈ వేగానికి రెండు ఉదాహరణలు ఇస్తూ, "దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ అయిన 15 బిలియన్ డాలర్ల గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును 12 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చాం. కేవలం ఒక నెల ఆలస్యమైనా, 13 నెలల్లోనే పూర్తి చేసి చరిత్ర సృష్టించాం. మరో రాష్ట్రంలో దశాబ్దానికి పైగా నిలిచిపోయిన ఆర్సెల్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం ఏడాది వ్యవధిలోనే ఏపీలో పూర్తి చేసి చూపించాం. ఇతర చోట్ల అసాధ్యం అనిపించింది ఇక్కడ వాస్తవరూపం దాల్చింది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ ఒకసారి కమిట్ అయితే, దార్శనికతకు వేగం తోడవుతుంది" అని వివరించారు. రాష్ట్రానికి వచ్చే ఏ ప్రాజెక్టునైనా తమ ఉమ్మడి ప్రాజెక్టుగా భావించి, అడ్డంకులు తొలగించి, అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రికి చేతకాక

# తమపై నిందలు

. కిషన్ రెడ్డి వల్లనో, కేంద్ర ప్రభుత్వం వల్లనో చర్యలు తీసుకోవడం లేదని మాపై నిందలు వేయవద్దని అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది ముఖ్యమంత్రి, ఇక్కడి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తన పేరు లేదా కేంద్రం పేరు చెప్పి రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్కరోజైనా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీని అడ్డుకోవడం కోసం సోనియా గాంధీ కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఒక్కటయ్యాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# దద్దాలను ఘనంగా సన్మానించిన గుంటుపల్లి పంచాయతీ పార్టీ నాయకులు



కనిగిరి,

పీసీపల్లి మండలం గుంటుపల్లి పంచాయతీ పార్టీ నాయకులు,కార్యకర్తలు కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబందించిన గ్రామ కమిటీల నియామకాలపై ఆయన తో పలు విషయాలు చర్చించారు. అనంతరం అందరికీ న్యాయం చేస్తానని భరోసా కల్పించి, సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి దద్దాల నారాయణ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంచనీ లక్ష్మిరెడ్డి,శేసం జేమ్స్ సర్పంచ్,గవిరెడ్డి కృష్ణారెడ్డి,సాన వెంకటేశ్వర్లు,శేషం నరేష్,కాకుటూరి పురుషోత్తం,ఇల్లూరి గురుస్వామి రెడ్డి,కాకర్ల మధు,మంచాల మాలకొండయ్య,మండే మాలకొండయ్య,హనుమంతు మల్లికార్జున,బె బెజవాడ రవీంద్రబాబు తదితరులుపాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవం



-- వాహన సేవకు పోటెత్తిన భక్తజనం.



ఆలమూరు, ఆలమూరు మండలం చింతలూరులో కొలువైయున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో పవిత్రోత్సవం, మహా సంప్రోక్షణ, సుప్రభాతం ధ్వజారోహణ, పంచామృత అభిషేకం, సుదర్శన యాగం, తోమాల సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో స్వామివారి పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వాహన సేవలో భాగంగా సాయంత్రం శ్రీనివాసుడు శ్రీదేవి, భూదేవి సమేతుడై శేష వాహనంపై ఊరేగారు. స్వామి వారి శేష వాహన సేవకు భక్తజనం పోటెత్తారు. శేష వాహనంపై స్వామివారు గ్రామ పురవీధులతో పాటు, కొత్తూరు సెంటర్, పెదపళ్ళ సెంటర్ మీదుగా ఆలయం వరకు ఊరేగి భక్తులకు నయనానందం కలగజేశారు. చింతలూరు పురవీధులన్నీ గోవిందనామస్మరణతో మారుమ్రోగాయి

విజేత
ఆదివారం 08 ఫిబ్రవరి 2026

# భక్తి ముందు వినయం ప్రజాసేవలో దూకుడు!కోసిగి ఎల్లమ్మ అవ్వ ఆశీస్సులతో ఎన్. రాఘవేంద్ర రెడ్డి. నాయకత్వం.

## అంగరంగ వైభవంగా కోసిగి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి. సిఐ మంజునాథ్. ఎస్సై రమేష్ రెడ్డి

విజేత మంత్రాలయం:
కోసిగి టౌన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎల్లమ్మ అవ్వ జాతర మహోత్సవం సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, వారి తనయులు యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి , ఎన్. రాజా రెడ్డి అమ్మవారి సన్నిధికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా క్రీడా పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

బహుమతుల వివరాలు

మొదటి బహుమతి ₹20,000 ఎన్. రాఘవేంద్ర రెడ్డి .

రెండవ బహుమతి ₹15,000 శ్రీ ముత్తు రెడ్డి

మూడవ బహుమతి ₹10,000 శ్రీ పల్లెపాడు రామిరెడ్డి .



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి ₹5,000 కోసిగి సీఐ మంజునాథ్ . ఎస్ఐ .రమేష్ రెడ్డి

నాలుగవ బహుమతి ₹5,000 సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న

ఐదవ బహుమతి ₹3,000 శ్రీ జ్ఞానేష్

ఆరవ బహుమతి ₹4,000 (₹2,000 + ₹2,000) అరివిలి వీరేష్ & పెట్రోల్ బంక్ ఈరన్న

ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముత్తు రెడ్డి,మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి,మార్కెట్



యార్డ్ చైర్మన్ నర్సి రెడ్డి,వక్రని వెంకటేష్,సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న,మాజీ జడ్పిటిసి తోవి రామకృష్ణ,జ్ఞానేష్, అరివిలి వీరేష్, హొళగుంద కోసిగయ్య, సాతునూరు కోసిగయ్య, పోతుల వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

### లోటస్ విద్యాసంస్థల అధినేత బొలిశెట్టి రాజేష్

విజేత,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు లోటస్ విద్యా సంస్థల అధినేత బొలిశెట్టి రాజేష్ తెలిపారు. పట్టణంలోని ఆదిత్య స్కూల్ 8వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ శృతి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా ప్రాథమిక అంశాలతోపాటు కొత్త కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని వివరించారు.




తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, పట్టణ సిఐ బి.రవికుమార్, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి.

మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేటివ్ ప్రాజెక్టులను సాధించే దిశగా అడుగులు వేసి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు.. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ శృతి రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ



స్థాయి ఒలింపియాడ్ లో ఆదిత్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి సాధించిన వందకుపైగా పతకాలను ముఖ్య అతిథులు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం అతిథులను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోలా వాసుదేవ్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎన్.ఎస్.అరుణ, తెదేపా11వ వార్డు ఇంచార్జ్ ఎరుబండి సతీష్ పాల్గొన్నారు.



# లక్ష్యసాధనతో అద్భుతాలు సృష్టించవచ్చు

### మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: సాధారణ కుటుంబంలో జన్మించిన ఎటువంటి గడ్డు పరిస్థితిలు ఎదురైన సరే అకుంఠిత దీక్ష, అంకితభావం, లక్ష్యసాధన , దృఢ చిత్తం ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని రమ్యశ్రీ నిరూపించిందని మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు అన్నారు. మండలంలోని పెదతాడే పల్లికి చెందిన జాలాది రమ్యశ్రీ ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో కనబరిచి రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ గా ఎన్నికైన సందర్భంగా ఆమెను ఇంటికి వెళ్లి కమిషనర్ అభినందించారు. తండ్రి కుటుంబరావు, తల్లి సునీతల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వెళ్లినట్లు రమ్యశ్రీ తెలిపారు. అదే గ్రామానికి చెందిన పట్టణ ప్రణాళిక అధికారిగా పనిచేస్తున్న వీర జగదీశ్వరరావు, సిబ్బంది ఆమెను అభినందించారు.



# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు గుంటూరు కు బయలుదేరిన రామసముద్రం మహిళా ఉపాధ్యాయులు.

రామసముద్రం విజేత 7

రామసముద్రం మండల లోని మహిళా ఉపాధ్యాయులుఅన్నమయ్య జిల్లా నుంచి ఎంపిక కావడం జరిగింది. వీరిలో రామసముద్రం మండలం నుంచి ఏడు మంది మహిళా ఉపాధ్యాయులకు చోటు లభించిందిడివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఏ ఒక్క మ్యాచ్ లోను ఓటమి ఎరుగని జట్టు రామసముద్రం మహిళ ఉపాధ్యాయులది.గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఈనెల 8 ,9 తేదీలలో ఈ పోటీల జరుగుతాయి. ఈ పోటీలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు ఓడి సౌకర్యం కల్పించారు. అన్నమయ్య జిల్లా నుంచి ఎంపికైన త్రో బాల్ జట్టుకు రామసముద్రం ఎస్టి యు మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి కెప్టెన్ గా వ్యవహరిస్తారు. అలాగే రామసముద్రం ఉన్నత పాఠశాల నుంచి పిడి రమాదేవి ఈ జట్టుకు ఎంపికయ్యారు.టీం మేనేజర్ గా రామసముద్రం మండలానికి చెందిన భువనేశ్వరి వ్యవహరిస్తారు.ఇంతవరకు ఎంతో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి నెగ్గిన రామసముద్రం మహిళా ఉపాధ్యాయులు ఈ టీంలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తారు రాష్ట్రస్థాయిలో కూడా అన్నమయ్య జిల్లా త్రో బాల్ టీం గెలుస్తారన్న ఆశాభావాన్ని మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు ఎస్ టి యు నాయకులు కడియాల మురళి, అయూబ్ ఖాన్ వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు

# పొలాల్లోకి వెళ్లేందుకు దారి చూపించాలని వినతి



గుడ్లూరు,
మండల కేంద్రమైన గుడ్లూరుకు చెందిన పలువురు తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారి చూపించాలని ఎంపీడీఓ కు వింత పత్రం సమర్పించారు. ఎంపీడీవో ను కలిసిన వారిలో చిట్టేల సుధాకర్, చిట్టేల రవీంద్ర, చిట్టేల మాలకొండయ్య చిట్టేల మురళి తదితరులు ఉన్నారు

# ఫిబ్రవరి 12వ తేదీ అఖిల భారత సమ్మె జయప్రదం చెయ్యాలి

సిఐటియు మండల కన్వీనర్ ఎస్ భగత్

విజేత . దేవరపల్లి ఫిబ్రవరి 12వ తేదీన అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఎస్ భగత్ పిలుపునిచ్చారు సమ్మె జయప్రదం కోరుతూ అనేక ప్రాంతాల్లో శనివారం కరపత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ఉరితాళ్లని విమర్శించారు కార్పొరేటర్ ప్రయోజనం చేకూర్చేందుకే ఈ కోడ్లను తీసుకొచ్చారని తెలిపారు 29 కార్మిక చట్టాలను కుదించి చేసిన నాలుగు కోడ్లు కార్మికులకు రక్షణగా ఉన్న కొద్దిపాటి అంశాలను కూడా తొలగించడమేనని అన్నారు కనీస వేతనాలు పని గంటలు పీఎఫ్ ఈఎస్ఐ వంటి అనేక అంశాలు యజమానులకు వదిలేసారని అన్నారు స్కీం వర్కర్లు డొమెస్టిక్ వర్కర్లు వ్యవసాయదారిత కూలీల గురించి చట్టాల్లో ప్రస్తావన చేయలేదని తెలిపారు ఫిబ్రవరి 12 సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టుదని అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు లారీ యూనియన్ నాయకులు లక్కా శ్రీనివాస్. భూదేటి రామచంద్ర రావు . అక్కిన శేషగిరిరావు . సూరి చంద్రం. కవల వీర్రాజు. దేశిన అనిల్. ఎస్ కే భాష. .దేశిన జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు





# బిజెపి పార్టీ బలోపేతం చేయడమే నా ధ్యేయం

### - బిజెపి నాయకులు మరియు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్

విజేత ఎమ్మిగనూరు:
భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా జనతా వారిది జిల్లా కో కన్వీనర్ గా గురురాజ్ దేశాయ్ ఎన్నికైన సందర్భంగా వారికి బిజెపి నేతలు పూల మాలతో సన్మానించారు... ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ స్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ నన్ను దృష్టిలో ఉంచుకొని ఇచ్చిన ఈ అవకాశాన్ని పదవిగా అలోచించకుండా ఒక బాధ్యతగా భావించి జిల్ల ప్రజలకు మరియు బిజెపి కార్యకర్తలకు సముచిత న్యాయం చేకూరుస్తానని అలాగే బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామనా మీ అందరి సహకారంతో బిజెపిని విస్తరింప చేస్తామని అన్నారు. ముఖ్యంగా జిల్లాలోని రైతుల సమస్యలు ప్రజలసమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని త్వరతగతిన పరిష్కరించడానికి బిజెపి తరపున కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణం బిజెపి నాయకులు మాజి కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, నందవరం మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు కురువ బడేసాబ్, పట్టణ ఉపాధ్యక్షుడు గాజుల సురేంద్ర, కాశీరాం, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కల్లెలు శివ, మెకానిక్ శ్రీను,రజక సంఘం నాయకుడు హనుమన్న, తిమ్మాపురం పెద్దయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్, డానియల్, అది ఆంధ్రా స్కూల్ చైర్మన్ శివ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ విద్యాలయ 9వ,11వ తరగతి ఎంపిక పరీక్ష-2026





విజేత ఎమ్మిగనూరు:
ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ( కర్నూల్ జిల్లా మరియు నంద్యాల జిల్లా) నేడు నవోదయ 9వ తరగతికి ఉదయం గం.11:15 నుండి మధ్యాహ్నం 01:45 గం!! ల వరకు వరకు 3 కేంద్రాలలో జరిగినది. 9 వ తరగతికి 1014 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 709 మంది విద్యార్థులు హాజరయ్యారు.11వ తరగతికి ఉదయం గం.11:00 నుండి మధ్యాహ్నం 01:30 గం!! ల వరకు వరకు 5 కేంద్రాలలో జరిగినది. 11వ తరగతికి 1382 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 1084 మంది విద్యార్థులు హాజరయ్యారని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి గారు తెలియజేయడమైనది. ఈ పరీక్షకు సహకరించిన ఉమ్మడి జిల్లా ఉన్నత అధికారులకు మరియు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

# విగ్రహ ప్రతిష్ట కు ఆహ్వానం

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తాడేపల్లిగూడెం మండలం దండగర్రలోని శ్రీ కోదండ రామాలయం వద్ద శ్రీ కోదండ రాముడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు కి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నూతనంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పదవిని అలంకరించిన వడ్డీకి పుష్పగుచ్చం అందజేసి దుస్సలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆహ్వానం

విజేత, శ్రీశైలం:శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీ కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.అనంతరం వారికి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీబుడ్డారాజశేఖరరెడ్డి, దేవదాయ కమిషనరు కె.రామచంద్రమోహన్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు,దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, వేదపండితులు తదితరులు కలిసి దేవస్థానం తరపున ఆహ్వానించారు



# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దర్శనం ఏర్పాట్లు

**-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు-ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనానికి వేరువేరు క్యూలైన్లు**

**-శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైను -అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు కేవలం మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటు**

**-శీఘ్రదర్శనం టికెట్లు ఆన్‌లైన్‌తో పాటు కరెంట్ బుకింగ్‌లో కూడా పొందే అవకాశం**

విజేత, శ్రీశైలం:
ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ముఖ్యంగా భక్తులందరికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అయిదు క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి.
ఉచిత దర్శనం క్యూలైన్, శీఘ్రదర్శన క్యూలైన్, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా వృద్ధులు, చంటిపిల్లల తల్లులు మరియు దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. కాగా అతిశీఘ్రదర్శనం(రుసుము 500/-లు) టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచడమైనది. ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను కరెంట్ బుకింగ్ ద్వారా పొందే అవకాశం లేదు. బ్రహ్మోత్సవ సమయంలో అతిశీఘ్రదర్శనం టికెట్టుదారులకు కూడా కేవలం అలంకారదర్శనం మాత్రమే కల్పించబడుతుంది.
అదేవిధంగా శీఘ్రదర్శనం (రుసుము 200/-) టికెట్లను ఆన్‌లైన్‌తో పాటు మరియు కరెంట్ బుకింగ్ ద్వారా పొందే సౌలభ్యం కల్పించబడింది.
అతిశీఘ్ర మరియు శీఘ్రదర్శనం టికెట్లను 'మనమిత్ర' వాట్సప్ ద్వారా కూడా పొందవచ్చు. అదేవిధంగా భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ www.aptemples.ap.gov.in లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ www.srisailadevasthanam.org ద్వారా కూడా పొందవచ్చు.
భక్తుల సౌకర్యార్థం ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను



గంట ముందు వరకు కూడా భక్తులు మనమిత్ర వాట్సప్ / ఆన్‌లైన్ ద్వారా పొందే అవకాశం కల్పించబడింది.
భక్తులు ఆన్‌లైన్ సేవలను సులభతరంగా వినియోగించుకునేందుకు వీలుగా దేవస్థానం నందిసర్కిల్ దగ్గర, గంగాధరమండపం దగ్గర, ఉచిత క్యూలైన్ ప్రవేశద్వారం ఎదురుగా ఆన్‌లైన్ నమోదు సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసింది.

# మా స్థలాన్ని కాపాడుకునేందుకు పదేళ్లుగా పోరాడుతున్నా ఎమ్మార్పీఎస్ నాయకులు కొదమల కుమార్




విజేత మంగళగిరి
మంగళగిరి పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీలో ఉన్న తమ స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడుకునేందుకు గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు కొదమలు కుమార్ అన్నారు. నా స్థలం వద్దకు వెళుంటే కదిరి ఏసు పాదం, కదిరి అంజి లు గొడవకు దిగుతూ వచ్చారని అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మంగళగిరి పట్టణంలోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కుమార్ మాట్లాడుతూ, లక్ష్మీనరసింహస్వామి కాలనీలోని ప్లాట్ నెంబర్ 579 ని తమ మేనత్త వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు చేసినట్లు చెప్పారు. స్థలం లోకి ప్రవేశించకుండా ఉన్న కొందరు పెడుతున్న ఇబ్బందుల నుండి కాపాడాలంటూ పోరాడుతూ వస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సర్వేయర్ వద్ద అప్లికేషన్ పెట్టగా, తనకు సమాచారం రాకుండా సర్వేయర్ వద్ద పని చేసే కదిరి అంజి అనే ఉద్యోగి అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించకుండా హద్దు మీరి ప్రవర్తిస్తున్న ఆ ఉద్యోగిని అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తన స్థలాన్ని కాపాడుకునే క్రమంలో తాను తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారులను వేడుకొనుగా, వైసీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ బెజ్జం రాజాజీ తన స్థలానికి ఆటంకం సృష్టిస్తున్న వారికి అండగా నిలిచారని తెలిపారు. రాజాజీకి వారు బంధువులు కావటమే ఇందుకు కారణం అన్నారు. ఆపై ఎమ్మార్వో ఆఫీస్ లో తనకు చెందిన ఫైల్ కదలనివ్వకుండా చక్రం తిప్పాడని ఆరోపించారు. తనతో పాటు మరో ముగ్గురికి సెంటున్నర చొప్పున 6 సెంట్లు స్థలం ఉందని కుమార్ గుర్తు చేశారు. తన స్థలాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని కదిరి ఏసు పాదం కదిరి అంజి లు ఆక్రమించారని పేర్కొన్నారు. ప్రస్తుతం తన స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తాను మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజకీయ కుతంత్ర నిర్ణయాలను వ్యతిరేకించానని అన్నారు. అందుకు తన అనుచరుల చేత ఆర్కే తనను టార్గెట్ చేశారని తెలిపారు. మరో వైపు ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరిని అభివృద్ధి చేస్తున్న తీరును, తాను చివరి ఎన్నికల్లో టిడిపికి మద్దతు తెలిపిన విధానాన్ని తట్టుకోలేక కుట్రలకు తెర లేపుతున్నారని అన్నారు. స్థలం వ్యవహారంలో తాను బహిరంగ చర్చకు సిద్ధమని తేల్చి చెప్పారు. ఇదే విషయంపై తాను జిల్లా కలెక్టర్ ను కలిసి న్యాయం చేయాలని వేడుకున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాల పాటు తనకు న్యాయం జరగలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. లేదంటే తాను నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు. జనసేన పార్టీ కి, యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ కు ఈ వ్యవహారానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిజ నిజాలను గ్రహించాలని తెలిపారు

# కొండవీడు ఉత్సవాల్లో సీబీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'వందేమాతరం' చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి డా. పెమ్మసాని

విజేత కొండవీడు
కొండవీడు ఉత్సవాల్లో భాగంగా జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు అనే అంశంపై కేంద్ర సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (జదీజ) ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర గ్రంథాలయ కమిషన్ చైర్మన్ కోటేశ్వరరావు, రాష్ట్ర శిల్పారామం చైర్‌పర్సన్ మంజులా రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర సీనియర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. కొండవీడు సామ్రాజ్య వైభవ చరిత్రను స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండు రోజుల కొండవీడు ఉత్సవాల్లో భాగంగా, సీబీసీ 'వందేమాతరం 150 సంవత్సరాలు' ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది.
వందేమాతరం గీతం గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పిలుపునిచ్చారు. యావత్ దేశాన్ని ఒక్కతాటిపై నిలిపి, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటాన్ని ఉద్ధృతం చేయాల్సిన సమయంలో, బంకిమ్ చంద్ర ఛటర్జీ 'వందేమాతరం' రూపంలో అద్భుతమైన, ఆశాజనకమైన గీతాన్ని అందించారని పేర్కొన్నారు. వందేమాతరం గీతంలోని ప్రతి పదం నేటికీ ప్రేరణనిచ్చేదిగా, వికసిత్ భారత్ సాధనకు మార్గదర్శకంగా ఉందని తెలిపారు.
సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేశ్ చంద్ర మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ జీవితానికి సంబంధించిన అరుదైన, విశిష్ట చిత్రాలు, అలాగే వందేమాతరం జాతీయ గీతానికి సంబంధించిన చారిత్రక విశేషాలను ప్రదర్శించామని తెలిపారు. మొదటి రోజే వివిధ పాఠశాలలకు చెందిన వెయ్యికి పైగా విద్యార్థులు ఈ




ప్రదర్శనను సందర్శించారని చెప్పారు. విద్యార్థుల కోసం తక్షణ వందేమాతరం క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు



# మంచి ప్రభుత్వానికి సహకరించండి-ఎమ్మెల్యే బొలిశెట్టి

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
నిరంతరం ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వివిధ సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో నిరంతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని చెప్పారు. తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టించి చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందించటానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి బాధితులకు సహకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులతో పాటు వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడపా ప్రసాద్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, గట్టెం నాని, నీలపాల దినేష్ యాదవ్, బైన పాలకు ముఖేష్, వాడపల్లి సుబ్బరాజు, పేతిన గిరిధర్, ఉడతా బాలాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి

## - మున్సిపల్ కమిషనర్ ఎం ఏసు బాబు

విజేత,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను శనివారంసాయంత్రం లోపు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. ఏసు బాబు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.



శనివారం పట్టణంలోని 33వ వార్డులో పర్యటించిన ఆయన, ఇంటింటికీ వెళ్లి సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాలు, పారిశుధ్యం మరియు అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార రుచి, నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం కమిషనర్ స్వయంగా సిబ్బందితో కలిసి అల్పాహారం చేసి ఆహార నాణ్యతను పరీక్షించారు. పట్టణంలోని కె.ఎన్. రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని వర్కర్లకు సూచించారు. అనంతరం ఎస్వీఆర్ విగ్రహం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫుడ్ కోర్ట్ షెడ్లను పరిశీలించి, నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పట్టణ అభివృద్ధికి నిధులు కీలకమని, ప్రజలందరూ తమ ఇంటి పన్ను, కుళాయి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# విద్య,సామాజిక, ఆర్థిక, డిజిటల్ నైపుణ్యాలపై అవగాహన కల్పించాలి

**-: ఎంపీడీఓ వెంకటేశ్వరరావు**




గూడ్లూరు,
మండల కేంద్రమైన గూడ్లూరులో సినిమా హాల్ సెంటర్లో ఏర్పాటు చేసిన అక్షరాంధ్ర కేంద్రాన్ని గుడ్లూరు ఎంపీడీవో వై. వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. నిరక్షరాస్యులుగా గుర్తించిన వారితో సాన్నిహితంగా కూర్చుని, చదువు ప్రయోజనాలు, జీవన శైలిలో మార్పు గురించి క్షుణ్ణంగా వివరించారు. మూడు రోజులుగా అక్షరాంధ్ర కేంద్రంలో ఏమేమీ నేర్పించారో అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ యుగంలో అండ్రాయిడ్ ఫోన్లు, కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణ సౌలభ్యం (మహిళలకు) గురించి చెప్పారు. బస్సుల్లో గ్రామ పేర్లు తామే గుర్తించుకోవాలని, ఇతరులపై ఆధారపడకుండా అక్షరాలను గుర్తించే విధంగా స్వావలంబన పొందాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో వాలంటరీ టీచర్స్ చిమ్మిరి శ్రీదేవి, దామా మాధురి, జ్యోతి పాల్గొన్నారు

# అద్భుతమైన నిర్మాణాలు.. శిల్పకళ, చిత్రకళ, జలకళకు ప్రతీక కొండవీడు

**- కొండవీడు ఉత్సవాల తొలిరోజు వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి ఆనం, ఎంపీలావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**-ఉత్సవాల తొలిరోజు సాయంత్రం ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావు పేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు**

**- కోటపై ఏర్పాటు చేసిన వినోద, సాహస, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి, అధికారులను పేరుపేరునా అభినందించిన ప్రజాప్రతినిధులు**

**- కేంద్రమంత్రి, దేవాదాయమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికి, ఉత్సవాల విశిష్టతను స్వయంగా తెలియచేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు**

**- తెలివైన ప్రణాళికలు, దూరదృష్టి నిర్మాణాలకు ప్రతీకలు కొండవీడు నిర్మాణాలు : కేంద్రమంత్రి పెమ్మసాని**

**- కొండవీడు వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియచేయాలి : ఎంపీ  లావు -అద్భుత జల నిర్మాణాల సౌధం కొండవీడు : మంత్రి ఆనం**

**-  ముఖ్యమంత్రి ఆశయసాధనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం : ప్రత్తిపాటి**

**- కొండవీడు అభివృద్ధికి రూ.100 కోట్లు అయినా ఇవ్వడానికి సిద్ధమన్న పారిశ్రామికవేత్త నడికట్టు రామిరెడ్డి ఉదారతను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా: ప్రత్తిపాటి**

విజేత కొండవీడు

రెడ్డిరాజుల ఏలుబడిలో ఆనాడే తెలుగు సాహిత్యం, చిత్రకళ, శిల్పకళ, యుద్ధ నైపుణ్యాలకు, శత్రు రక్షణకు ప్రధాన స్థావరంగా కొండవీడు కోట నిలిచిందని,  ఇక్కడ చేసేది సామాన్య ట్రెక్కింగ్ కాదని, మన చరిత్రతో సంభాషిస్తూ, మన పూర్వీకులతో కలిసి అడుగులు వేయడం అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆయన అతిథులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి కొండవీడు ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.  తొలుత ఉత్సవాలకు విచ్చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై నుంచి వారు ప్రసంగించారు. తెలివైన ప్రణాళికలు, దూరదృష్టి నిర్మాణాలకు ప్రతీకలు కొండవీడు నిర్మాణాలు : కేంద్రమంత్రి పెమ్మసాని

కొండవీడు వైభవానికి ఎంతో విశిష్టత ఉందని, తెలివైన ప్రణాళికతతో దూరదృష్టితో ఇక్కడి నిర్మాణాలున్నాయని పెమ్మసాని ప్రశంసించారు. శత్రు రక్షణతో పాటు, జలసంరక్షణ చర్యలకు కొండవీడు కేంద్రంగా నిలవడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. కొండపైన ఎప్పుడూ నీరు ఉండేలా మూడు చెరువుల నిర్మించడం సామాన్య విషయం కాదన్నారు. సాంస్కృతిక వైభవంతో పాటు, ప్రకృతితో మమేకమయ్యేలా కోట నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇటువంటి ఘన చరిత్రను భావి తరాలకు తెలియచేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల కృషి అభినందనీయమని పెమ్మసాని అభిప్రాయపడ్డారు. గతంలో 2014-19లో కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మించారని, దానివల్లే పర్యాటకుల తాకిడి పెరిగిందన్నారు. కులాల కంపుతో మగ్గిపోతున్న సమాజ రక్షణే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, ఆయన అన్ని మతాలు, కులాల ఆచారాలు, సాంప్రదాలు, సంస్కృతిని అమితంగా గౌరవిస్తారని పెమ్మసాని తెలిపారు. మన సంస్కృతిని గౌరవించాలన్న ప్రత్తిపాటి సూచన మేరకే ఉత్సవాలకు రావడం జరిగిందన్నారు. కోట నిర్మాణంలోని రాళ్లు మాట్లాడినంతకాలం కొండవీడు చరిత్ర శాశ్వతంగా నిలుస్తుందని, ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి



కొండవీడు అభివృద్ధికి ముందుకు వచ్చినందుకు ఈ ప్రాంత ప్రజల తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు పెమ్మసాని పేర్కొన్నారు.

అద్భుత జల నిర్మాణాల సౌధం కొండవీడు : మంత్రి ఆనం

రాష్ట్రంలో  ఇప్పుడు జరిగే జలాశయాల అభివృద్ధి మనం చూస్తున్నామని, కానీ మన పూర్వీకులు, కొండపైన ఏడాది పొడవునా జలకళ ఉండేలా చెరువులు నిర్మించడం ఆషామాషీ విషయం కాదని దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ నిపుణులు, సర్ అర్థర్ కాటన్ వంటి మేథావులు లేని రోజుల్లో ఇంతటి అద్భుత జల నిర్మాణాలు చేయడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. ఇంతటి గొప్ప నిర్మాణ శైలి, విశిష్టతల కలయికైన కొండవీడు వైభవం కచ్చితంగా భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆనం స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, ఇంతటి గొప్ప ఆలోచనను కార్యరూపం దాల్చేలా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆనం తెలిపారు.

కొండవీడు వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియచేయాలి : ఎంపీ  లావు

ఇటీవలే ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో భారీఎత్తున లక్షలాది సమక్షంలో ఎడ్లపందేలు నిర్వహించారని, అవి ప్రజలకు వినోదాన్న అందిస్తే..నేడు నిర్వహిస్తున్న కొండవీడు ఉత్సవాలు మన చారిత్రక వైభవాన్ని నేటియువతకు తెలియచేసే గొప్ప కార్యక్రమమని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

కొండవీడు కోటపై జంతుప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని నిర్ణయించాం



 కొండవీడు చరిత్ర, మాచర్ల పల్నాటి యుద్ధచరిత్ర, నాగార్జున కొండపైనున్న నిర్మాణాలు మన జిల్లా పూర్వ చరిత్రను, చారిత్రక వైభవాన్ని జిల్లా విద్యార్థులు, యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని ఎంపీ లావు సూచించారు. ఉత్సవాల్లోని సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు అనుభూతి చెందడంతో పాటు.. కొండవీడు వైభవం గొప్పతనాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు. విద్యాసంస్థల అధ్యాపకులు కొండవీడు వైభవాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కొండవీడు ఘాట్ రోడ్డు అంతటి రోడ్డు ఈ ఆరేడు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎక్కడా వేసిన దాఖలాలు లేవన్నారు. అటవీప్రాంతంలో ఉన్న కొండవీడు కోటపై ఒక జంతు ప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దానిపై కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతాం.ఎకో టూరిజం కేంద్రంగా కొండవీడును అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎప్పటినుంచో అనుకుంటున్నారని ఎంపీ లావు తెలిపారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం : ప్రత్తిపాటి

కొండవీడు కోట రెడ్డిరాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కాకతీయులు, ముస్లిం చక్రవర్తుల పాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప చారిత్ర కేంద్రమని, ఇంతటి ఘనచరిత్ర కలిగిన ప్రాంతం గనుకే అన్ని విధాల అభివృద్ధి చేయాలని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేశారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. 2014-19 మధ్య చంద్రబాబు రూ.40 కోట్లతో కొండపైకి అద్భుతమైన ఘాట్ రోడ్డు వేయించారని, తర్వాత కొండపైన అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించారని ప్రత్తిపాటి తెలిపారు. తర్వాత ప్రభుత్వం మారడంతో కోట అభివృద్ధి పడకేసిందన్నారు. ఎంపీ లావు సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో



కొండవీడుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియచేశారు. పారిశ్రామికవేత్త నడికట్టు రామిరెడ్డి కొండవీడు అభివృద్ధికి రూ.100 కోట్లైనా ఇవ్వడానికి సిద్ధమని చెప్పడం నిజంగా చాలా గొప్ప విషయమని, ఆయన ఉదారతను ఎంత పొగిడినా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

కొండవీడు కోటపై ఉన్న ప్రతి నిర్మాణం చరిత్రకు ఆనవాలే

కోటపై ఉన్న విగ్రహాలు, శాసనాలు, రాతి కట్టడాలు, ప్రత నిర్మాణం గత చరిత్రకు ఆనవాళ్లని, ఇలాంటి ప్రదేశాన్ని అమరావతి రాజధాని సమీపంలోనే గొప్ప పర్యాటక, చారిత్రక ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు ప్రధాన ఆశయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో కొండవీడును డెస్టినేషన్ మ్యారేజ్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు ఉత్సవాలను ఇంతభారీ స్థాయిలో ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఆర్డీవో మధులత, డీఎఫ్.ఓ మధులత సహా అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

ఉదయం జరిగిన ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు హాజరవ్వగా, సాయంత్రం ప్రత్యేక అతిథులుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావు పేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బోర్డు నిబంధనల మేరకే ప్రాక్టికల్స్ నిర్వహణ ఆర్ ఐ ఓ వరప్రసాదరావు

కందుకూరు

కందుకూరు నందు జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ సెంటర్లను పరిశీలించిన ఆర్ ఐ ఓ టి వరప్రసాద్ రావు.  కందుకూరులో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్, కళాశాల వివేక జూనియర్ , కళాశాల ఆక్స్ఫర్డ్ మహిళా జూనియర్ కళాశాల, నాగార్జున జూనియర్ కళాశాల, గురుస్తాన్ జూనియర్ కళాశాల ,శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలను పరిశీలించి ప్రాక్టికల్ జరుగు విధానం మీద సంతృప్తి వ్యక్తపరిచారు. ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రయోగాలు జరిగే విధానమును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల యొక్క చీఫ్ సూపర్డెంట్ లను ఇదే విధముగా జరగబోవు థియరీ పరీక్షలను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్ ఐ ఓ వరప్రసాద రావు  మాట్లాడుతూ జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నామని, ఎక్కడ నిర్లక్ష్యం తెలుత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని , అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని, అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తున్నామని నేను గాని మా జిల్లా పరీక్షల కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకొన్నామని తెలియజేశారు.



## లోకేష్ సూచనలతో పార్టీ బలోపేతానికి కృషి.

### -ఏపీఐఐసి డైరెక్టర్ మార్గాని.

కడియం

మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కీలక వర్క్‌షాప్‌లో ఏపీఐఐసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ పాల్గొని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ యువ నేత నారా లోకేష్ ఇచ్చిన సూచనల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత దృఢంగా తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. యువత, మహిళలు, రైతులు వంటి అన్ని వర్గాల ప్రజలతో నేరుగా మమేకమయ్యేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని మార్గాని సత్యనారాయణ పిలుపునిచ్చారు.అలానే పార్టీ యువ నేత లోకేష్ పార్టీ కార్యకలాపాల్లో ఆధునికత, క్రమశిక్షణ, ప్రజలతో నిరంతర సంబంధం అవసరమని స్పష్టమైన సూచనలు చేశారని మార్గాని సత్యనారాయణ తెలిపారు. లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే టీడీపీ ప్రధాన లక్ష్యమని, కార్యకర్తలే పార్టీకి నిజమైన శక్తి అని మార్గాని సత్యనారాయణ పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి జ్యోతి క్యాలండర్‌ను ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే

కావలి,

శనివారం నాడు కావలి ఎమ్మెల్యే కార్యాలయం నందు "అమరావతి జ్యోతి క్యాలెండర్" ను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,అమరావతి జ్యోతియాజమాన్యానికి,రిపోర్టర్ పాదర్తి నాగరాజు కు అభినందనలు, అమరావతి జ్యోతి రిపోర్టర్ గా పాదర్తి నాగరాజు అందరికి చుపరిచితం ,సమాజానికి ఉపయోగపడే మంచివార్తలు అందిస్తూ,నవ నిర్మాణ సమాజం కోసం మీ వార్తలు ఉపయోగపడే విదంగా ఉండాలి అని,ప్రజలు మన్ననలు పొందాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డా.పాదర్తి నాగరాజు మిత్రులు గాదంశెట్టి వేణుగోపాల్, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, పెసల పవన్, పెట్టుగాని రమేష్,ఇడుముక్కల శ్రీధర్, శ్రీరంగం, రవి, ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ -నారి, వి ఓ ఏ లకు క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.

### -డి ఎస్ పి. బాలసుబ్రమణ్యం, ఎస్ ఐ జి. సుబ్బారావు

ఉలవపాడు,

వెలుగు కార్యాలయంలో ఈ నారి, వి ఓ ఏ లకు సైబర్ నేరాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత, మహిళలపై జరిగే నేరాలు, వాటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలసుబ్రమణ్యం, స్థానిక ఎస్సై జి సుబ్బారావు,  సిబ్బంది,వెలుగు ఏ పి ఎం సిబ్బంది, మహిళలు పాల్గొనగా సుమారు వందమంది పాల్గొన్నారు.